నవతెలంగాణ
మెదక్
1
ఆదివారం | 05 జనవరి 2025 | www.navatelangana.com

వివేకానంద విగ్రహావిష్కరణ కోసం కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం




నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల కేంద్రంలో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ చెన్నూరు రూపేష్‌లను సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శనివారం ఆహ్వానించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా ఓపెన్ టు ఆల్ కబడ్డీ వాలీబాల్ క్రీడా పోటీలు కూడా నిర్వహిస్తున్నామని తప్పకుండా హాజరుకావాలని పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఆయనతోపాటు మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్ ఉన్నారు.

పీవీ రావు వ్యాస సంకలనం ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి : సీనియర్ జర్నలిస్టు పీవీరావు వ్యాస సంకలనం వార్తలు సమాప్తం లోపలి కథ మొదలు పుస్తకాన్ని శనివారం ప్రముఖ కవులు గోరటి వెంకన్న, అనందచారి, హైదరాబాద్ బుక్ ఫేయిర్ అధ్యక్షులు, కవి యాకుబ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు సలీమా, మోహన్‌కృష్ణ, విష్ణు, రమేష్, కె.రాజయ్య, ఎం.అడివయ్య పాల్గొన్నారు.



ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-మెదక్

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం కూడా రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రతి గ్రామంలో వేడుకలు జరగాలన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్‌లో భారీ ర్యాలీ చేపట్టాలన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్, డీఈఓ రాధాకృష్ణ, ఆర్టీసీ డిఎం సురేఖ,రెవిన్యూ పోలీస్, రవాణా, అధికారులు, కమిషనర్లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం మర్యాదపూ ర్వకంగా కలిసి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.. రాష్ట్ర సచివాలయ కార్యాలయంలో ముఖ్యమంత్రితో పాటు.. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గ సమస్యలు, పలు అభివృద్ధి పనుల గురించి వివరించగా.. వారు సానుకూలంగా స్పందించారు. నారాయణ ఖేడ్‌లో అదనపు బస్సులు కోసం రవాణా శాఖ మంత్రిని కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆటోలు ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-చిన్న శంకంపేట

ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో మెదక్ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి కొరివిపల్లి కల్వేర్టు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్యం లోడ్‌తో వెళ్తున్న టాటా ఏసీ ఆటో మెదక్ నుంచి చిన్నశంకరంపేట వైపు వెళుతూ మార్గమధ్యలో కొరివిపల్లి కల్వర్టు దగ్గర శంకరంపేట నుండి ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ ఆటోను ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. టాటా ఏసీ ఆటో పల్టీ కొట్టింది. ప్యాసింజర్ ఆటో మెదక్ మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన ఆటోగా గుర్తించారు. టాటా ఏసీలో వెళుతున్న మద్యం నార్సింగిలోని మద్యం దుకాణానికి తీసుకువెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం నిలిపివేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని పాశం మైలారం 132/33 కె.వి సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 33కేవీ మంజీరా ఫీడర్ మెయింటెనెన్స్, చెట్లు కట్టింగ్స్ ఉన్నందున నేటి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పట్టణ విద్యుత్ జగదీశ్వరరావు తెలిపారు. 11కేవీ పరిధిలో గల మై హెూమ్ ఫీడర్,11కేవీ ఐనస్ ఎక్స్ఛేంజ్ ఫీడర్,11కేవీ పాటి ఏజీఎల్ ఫీడర్,,11కేవీ షాలిమార్ ఫీడర్, పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు(3 గంటలు)విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీ దృష్టికి సమస్యలు..



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు స్థానికులు, యువ నాయకులతోపాటు పలువురు బీజేపీ నేతలు మెదక్ ఎంపీ రఘునందన్ రావును శనివారం కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాజిపల్లి గండి చెరువు ఎఫ్‌టిఎల్ పరిధి తగ్గింపు తదితర అంశాలను కాజిపల్లి ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ దండే రమాకాంత్.. అలాగే శివానగర్ గ్రామంలో అక్రమ నిర్మాణాలు, నల్తూరు, మాదారం గ్రామాల్లో క్రషర్ ల వ్యవహారాలు తదితరాంశాలను ఎంపీకి నివేదించారు. ఈ కార్య్ర కమంలో బీజేపీ సీనియర్ నేతలు అండూర్ కుర్పల్ నర్సింగరావు, వంగేటి ప్రతాపరెడ్డి, సోలక్‌పల్లి జగన్ రెడ్డి, వంగేటి రాజిరెడ్డి, మద్దూరి లక్ష్మణరావు పలువురు నేతలు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం పాట

నవతెలంగాణ-నర్సాపూర్

వివిధ కేసుల్లో పట్టుబడ్డ నాలుగు ద్విచక్ర వాహనాలకు ఈ నెల 7న ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ పద్మ తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ వేలం పాటలో పాల్గొనే వారు ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ఉన్న వాహనాలను ముందుగా చూసుకొని పాల్గొనాలని తెలిపారు. పాల్గొనవచ్చు అన్నారు.

శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



నవతెలంగాణ-తూప్రాన్

బాలికలను గౌరవించాలని కోరుతూ తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న దాడులను హత్యలను అరికట్టాలనే ఉద్దేశంతో, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టామని తెలిపారు. ఈ ర్యాలీలో ఏఎస్ఐ లక్ష్మీ, మహిళా పోలీస్ సిబ్బంది, పాఠశాల డీన్ అశోక్, ఉపాధ్యాయులు రాజేష్, ప్రసాద్, శ్రీధర్ గౌడ్, శేఖర్, కళావతి, షాహిన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శబరిమలకు బయలు దేరిన అయ్యప్ప స్వాములు



నవతెలంగాణ-మనోహరాబాద్

కఠోరమైన నియమ నిబంధనలతో మండల దీక్ష పూర్తి చేసుకొని జగ్గ ప్రభాకర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ కాలకంటి బంగారమ్మ అమ్మవారి ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలకు అయ్యప్ప స్వాములు శనివారం బయలుదేరారు. రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కాళ్లకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ స్వామి గత 20 సంవత్సరాలుగా స్వామి దర్శనానికి వెళ్తున్నారు. దీక్ష తీసుకోవడం వలన శారీరక రుగ్మతలతో పాటు మానసిక రుగ్మతలు తొలగుతాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పకుండా మాలధారణ చేయాలని కోరారు. ఇరుముడి కట్టుకున్న వారిలో కాసం రంజిత్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పురం. గిరిధర్ గురు స్వామి, కనిగిరి రవి, తుమ్మల రాజు గురు స్వాములు, ఐలేష్ యాదవ్, నత్తి బాలరాజ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా, శ్రీనివాస్ గౌడ్, గుజ్జుల స్వామి తదితరులు పాల్గొన్నారు.................


ప్రతి అక్షరం ప్రజల పక్షం...నవతెలంగాణ లక్ష్యం

- నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన గోరటి వెంకన్న, ఎస్.వీరయ్య



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తూ ప్రజల గోసను వార్తాకథనాలుగా రాస్తున్న పత్రిక నవతెలంగాణ అని ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శనివారం కేవల్ కిషన్ భవన్‌లో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రామికుల, కష్టజీవుల కష్టసుఖాలకు పాలకులు అనుసరించే విధానాలు కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధి మేలక కృష్ణయ్య, కవులు యాకుబ్, అనందచారి, సలీమా, మోహన్‌కృష్ణ, సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, సీపీఐఎం జిల్లా కార్యదిర్శ వర్గ సభ్యులు కె.రాజయ్య, నవతెలంగాణ రిపోర్టర్ మద్దూరు బాలరాజు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



క్రషర్లు మాకొద్దు.. మా బాధలు మరవొద్దు

అధికారులకు గ్రామస్తుల వేడుకోలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని నల్తూరు గ్రామ శివారులో నూతనంగా క్రషర్ ఏర్పాటుకు జరిగే చర్యలను సదరు గ్రామస్తులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మాజీ సర్పంచ్ జనార్ధన్ నేతృత్వంలో ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించి తమ గోడును వెల్లబోసుకున్నారు. స్థానిక ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా నల్తూరులో నూతన క్రషర్ ఏర్పాటు చర్యలు కొనసాగు తున్నాయంటూ డిసెంబర్‌లో గ్రామస్తులు తీవ్ర నిరసనను వ్యక్తం చేయడంతో పాటు సంగారెడ్డి జిల్లా కలెక్టర్, మైనింగ్ జిల్లా అధికారులు, జిన్నారం తహసిల్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు. అధికారులకు విజ్ఞప్తి చేస్తూ మెమోరండాలు అందజేశారు. క్రషర్ ఏర్పాటు చేస్తే ఫారెస్ట్ దెబ్బతినడం, పర్యావరణ ఇబ్బందులు, గృహ సముదాయాలు ఇల్లు బీటలు వాడడం, పశు సంపద, వ్యవసాయ జీవనాధార పరిస్థితి చిన్నాభిన్నం కావడం మొత్తం మీద జనజీవనానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని వాపోయారు. ఈ క్రమంలోనే సమస్యను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా.. వాస్తవ స్థితిగతులను ఎమ్మెల్యే గుర్తించి ప్రజలకు న్యాయం చేయాలంటూ అధికారులకు సూచించారని మాజీ సర్పంచ్ జనార్ధన్ తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లా మైనింగ్ ఏడి తాసిల్దార్ తదితర అధికారులు నల్తూరులో పర్యటించి వాస్తవ స్థితిగతులతో కూడిన నివేదికను జిల్లా పాలనాధికార బృందానికి నివేదించారంటూ తాసిల్దార్ బిక్షపతి జిల్లా మైనింగ్ ఏడిలకు నల్తూరు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే చుట్టుపక్కల ప్రాంతాలైన మాదారం, మంత్రి కుంట పరిసర ప్రాంతాల్లో క్లస్టర్ల వల్ల ప్రజానీకం పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయని వెంటనే జిల్లా కలెక్టర్ తమ గోడును మన్నించి ఈ ప్రాంతంలో క్లస్టర్ ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్, నాయకులు రాజేష్, భీమ్రావు, ఆంజనేయులు , పలువురు యువ నాయకులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల అన్నారు. శుక్రవారం రాత్రి తెల్లాపూర్‌లో అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో చేపట్టిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీ లో పనిచేసే 200 మంది పారిశుధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మహిళలను కోటీశ్వరులను చేస్తానని హామీ ఇచ్చారని.. ఇచ్చిన మాటల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని తెలిపారు. మహిళలు చదువుతూనే అన్ని రంగాల్లో రాణిస్తారు అన్న లక్ష్యంతో నాడు సావిత్రిబాయి పూలే మహిళలు చదువుకునే విధంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు. కొల్లూరి సత్తయ్య ఎడ్యుకేషనల్ సోసైటీని ఏర్పాటు చేసి కుల మతాలు కతీతంగా పేద విద్యార్థులకు విద్యను అందించడం ఆనందంగా ఉందన్నారు. పేదల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషి హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, అరుణ్ గౌడ్, మహీన్ గౌడ్, తూర్పు శ్రీనివాస్, తెల్లాపూర్ పీఏసీఎస్ చైర్మెన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంధుల హక్కుల సాధనకు ఉద్యమం

- ప్రభుత్వ సమాచారం బ్రెయిలి లిపిలో ముద్రించాలి
- ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య, అంధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్
- ఘనంగా లూయిస్ బ్రెయిలి జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

అంధుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య, అంధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్, ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు యం. బస్వరాజు అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కేవల్ కిషన్ భవన్లో అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలి 216వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లూయిస్ బ్రెయిలి చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు రెండు కండ్లను కోల్పోయి.. తన 4వ ఏటా పూర్తిగా అంధుడయ్యాడన్నారు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలలో చదువుకుని.. అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించారన్నారు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీ కోసం కృషిచేసారన్నారు. 1821లో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి, తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేసారనే విషయం తెల్సుకుని.. బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించి, అంధుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ సమాచారం అంధులకు అందుబాటులో ఉండేందుకు బ్రేయిలి లిపిని విస్తృతం చేయాలని డిమాండ్ చేశారు. సామూహిక ప్రాంతాలు అంధులకు అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంధుల కోసం ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంధుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బిక్షపతి, లింగం, లక్ష్మణ్, చంద్రయ్య, రాములు, ఎన్పీఆర్డీ జిల్లా ఉపాధ్యక్షులు జయలక్ష్మి, లలిత, రాంచందర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, వెంకన్న, కృపవరం తదితరులు పాల్గొన్నారు

కన్నుల పండుగ్గా భవన్స్ భవనోత్సవ్

అందర్నీ ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్ లో గల భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం సాయంత్రం భవనోత్సవ్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భేల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరణిధర్ రాజా, విశిష్ట అతిథిగా భవన్స్ హైదరాబాద్ కేంద్ర వైస్ చైర్మెన్ గోపాలకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ భవన్స్ పాఠశాల చదువుతోపాటు విద్యార్థులకు అన్ని రకాల శిక్షణను అందిస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నారన్నారు. నేడు చదువు, క్రీడలు, ఇతర నైపుణ్యాలతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు.భవనోత్సవ్ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన కళా ప్రదర్శన, సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహు మతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమా శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిస్సెస్ భాను నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ గుర్తింపు సంఘం కోసం ఎన్నికలు జరపాలి

- టీజీయూఈఈయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుమారాచారి

నవతెలంగాణ-సిద్దిపేట

దేశంలో ఎన్నికల ముందు వివిధ పార్టీలు తాము చేయబోయే పనులను మేనిఫెస్టో రూపంలో ప్రజలకు వివరిస్తే, ప్రజలు నచ్చిన వారికి ఓటు వేసి అధికారం ఇస్తారని, కానీ విద్యుత్ రంగంలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరగక సుమారు 36 ఏండ్లు అవుతుందని, ఎన్నికలు జరపాలని టీజీయూఈఈయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుమారాచారి ప్రభుత్వాన్ని కోరారు. టీజీయూఈఈయూ రాష్ట్ర నాలుగో మహాసభలలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారికి అనుకూలంగా విద్యుత్ రంగంలో అధికారిక సంఘాలు నాలుగు ఏర్పడ్డాయని, మరొకరు కోర్టు ద్వారా గుర్తింపు సంఘంగా తెచ్చుకున్నారని, ఈ సంఘాల వల్ల విద్యుత్ రంగా కార్మికులకు, సంస్థకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా గుర్తింపు సంఘం కోసం ఎన్నికలను జరుగుతే, అప్పుడు మన సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకు ఇక్కడున్న ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ఓటు హక్కు వచ్చే విధంగా కృషి చేస్తా అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు కార్మికుల కోసం పోరాటం చేసిన ఏకైక సంస్థ సీఐటీయూ అని అన్నారు. ఐక్య పోరాటాలతోనే ప్రైవేటీకరణను అడ్డుకోవచ్చని, సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చన్నారు.

సర్వే చేయకపోవడంతో పంచాయితీ వద్ద ధర్నా

పంచాయతీ ముందే బైఠాయించిన వడ్డెర కాలని వాసులు





నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే మండల పరిధిలోని 14వ వార్డు వడ్డెర కాలనీలో మాత్రం ప్రారంభం కాలేదు. ఈ విషయమై శనివారం కాలనీ వాసులు నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలుపుతూ ఆందోళన చేపట్టారు. సర్వేలో భాగంగా దరఖాస్తులు చేసుకోమని చెప్పగా తాము దరఖాస్తు చేసుకున్నామని, కానీ ఇప్పటివరకు సర్వే ప్రారంభించ లేదని, దాదాపు 30 కుటుంబాలు నివాసముంటాయని, అందరూ పేదవారేనని సరైన గూడు లేని నిరుపేదలమని, తమగోడు పట్టించుకునే వారే లేరని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఎంపీడీవో ఆనంద్ గ్రామ పంచాయతీ వద్దకు చేరుకొని కాలనీ వాసులతో చర్చించి సర్ది చెప్పారు. సర్వే జరగకపోవడంపై వారిని వివరణ కోరగా వడ్డెర కాలనీ మండల పరంగా వల్లభాపూర్ గ్రామంతో పాటు చేగుంట మండలంలోకి వెళ్లిందని, అదే సమయంలో రెవెన్యూ పరంగా నార్సింగి మండలంలో ఉందన్నారు. దీంతో వారికి ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇబ్బందులు ఏర్పడు తున్నాయని, ఈ విషయమై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి నార్సింగి మండలంలో పూర్తిగా విలీనమయే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. వడ్డెర కాలనీ వాసులు ఆందోళన చెందవద్దని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే తప్పకుండా జరుపుతామని పేర్కొన్నారు.

పేరు ఒకరిది అకౌంటు వేరొకరిది

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో తప్పులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



నవతెలంగాణ-మద్దూరు

అధికారుల తప్పిదంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు పేరు ఒకరిది అకౌంటు వేరొకరిది ఉండడంతో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని మద్దూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. శనివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న దేవులపల్లి లక్ష్మి ,కొమ్ము కిష్టమ్మ, మేడిపల్లి తులసమ్మలు, తమ అకౌంట్లో వేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లగా లబ్ధిదారులు ఒకరు ఉంటే వేరొకరి పేరు మీద చెక్కులు ఉన్నాయని బ్యాంక్ అధికారులు చెప్పడంతో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు ఒక్కసారిగా కంగుతిన్నారు. దీంతో ఆందోళన చెందుతూ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లడంతో అధికారులు ఒకరి పేరు మీద ఒకరి చెక్కులు వచ్చాయని ఆర్డీవో ఆఫీస్‌కు పంపిస్తామని. తిరిగి తీసుకున్నారు అని వారు తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ ఏజే రహీం, వివరణ కోరగా ఆర్డీవో ఆఫీస్‌లోనే మారి తప్పుగా చెక్కులు వచ్చాయని ఆయన తెలిపారు, వెంటనే ఆ చెక్కులను తీసుకొని ఆర్డీఓ ఆఫీస్‌కు పంపించి లబ్ధిదారులకు తిరిగి చెక్కులు అందిస్తామని ఆయన తెలిపారు.

నవతెలంగాణ
2
సంగారెడ్డి
ఆదివారం | 05 జనవరి 2025 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను గౌరవిస్తుంది

నవతెలంగాణ-జహీరాబాద్



అన్ని మతాలను గౌరవించే సాంప్రదాయం కాంగ్రెస్ పార్టీది అని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ న్నారు. అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా ప్రతీయేడాది సమరించే 'చాదర్'కు హైదరాబాద్‌లో ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ముస్లిం మతపెద్దల సమక్షంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి.. అనంతరం మత పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ మండలాధ్యక్షులు రామలింగారెడ్డి, మక్సుద్, హన్మంతరావు పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, హఫీజ్,శాఖీర్ అలీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఫరీదోద్దిన్ పేరు పెట్టాలి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే ఓవర్ బ్రిడ్జికి మాజీ మంత్రి ఫరీదోద్దిన్ పేరు పెట్టాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు మంత్రి దామోద రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జహీరాబాద్ పట్టణంలో నూతనంగా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఫరీదోద్దీన్ ఫ్లైఓవర్ గా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శాంతు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసిత్, ఫర్హాన్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని కలెక్టర్‌ను కోరారు. గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే తోపాటు బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి తదితరులున్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు సంగారెడ్డి యువకుడు ఎంపిక



నవతెలంగాణ-సంగారెడ్డి

జనగామ జిల్లాలో నిర్వహించిన 50వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీల్లో సంగారెడ్డి జిలాకు చెందిన అక్షయ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 8 నుంచి 11 వరకు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో అక్షయ్ పాల్గొననున్నారు. కాగా ఆయన్ను జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, అధ్యక్షులు ముక్తార్ జానీ, ఆర్గనైజ్ సెక్రెటరీ శివయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.



కలెక్టర్‌ను కలిసిన కంగ్టి తహసీల్దార్

నవతెలంగాణ-కంగ్టి

సంగారెడ్డి జిల్లా టీజీటీఏ ఆధ్వర్యంలో కలెక్టర్ వల్లూరు క్రాంతిని కంగ్టి తహసీల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంగ్టి మండ లవ్యాప్తంగా ఎదురవుతున్న సమస్యలు, రెవెన్యూ పనిలో ఇబ్బందులు, ఉద్యోగులతో సంబంధం ఉన్న వివిధ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. మండలంలోని వివిధ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తహసీల్దార్ తెలిపారు. ఆయనతోపాటు జిల్లా టిజిటిఏ ప్రెసిడెంట్ హసీనా బేగం, పలువరు తహసీల్దార్‌లు పాల్గొన్నారు.



పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పద్మశాలీ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండరును కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతి శనివారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్‌కు, అడిషనల్ కలెక్టర్‌కు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సంగారెడ్డి-మెదక్ జిల్లా తరపున జిల్లా అధ్యక్షులు జట్ల భాస్కర్, చింత బలరాం జిల్లా ఆడిట్ అధికారి కలసి పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్, కోశాధికారి న్యాలం శివకుమార్,ఉప అధ్యక్షులు కొండి రాజు, ప్రచార కార్యదర్శి పుల్గం శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గోంటాల వెంకటేశం, కార్యనిర్వాక కార్యదర్శిలు ముత్యాల సాయిప్రసాద్, రుమాండ్ల వెంకటేశం, కార్యవర్గ సభ్యులు కోట వరప్రతాప్, కంతి రాఘవేందర్, గుజ్జెటి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అభిషేక్ సెట్కార్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డిలోని బాలికల కళాశాల వసతి గృహంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈ.మహేష్ మాట్లాడుతూ.. సావిత్రిభాయి పూలే ఈ దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయిని అని కొనియాడారు. చదువుల తల్లిని నాడు అవమానించిన వాళ్లే నేడు కొలుస్తున్నారని విమర్శించారు. సావిత్రిబాయి పూలే అందరి చదువుకు జీవితాంతం కృషి చేస్తే.. నేటి బీజేపీ సర్కార్ సంపన్నులకే చదువు అందే విధంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించిందన్నారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లను కాలరాసి ప్రభుత్వ రంగాన్ని సమాధి చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ.. అందరికీ చదువు అందటమే సావిత్రిబాయికి నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



- హాజరైన కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధుల అక్షర ప్రదాత లూయీ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను వేడుకలను కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వలూరు హాజరై కలెక్టరేట్లోని లూయీ బ్రెయిలీ విగ్రహానికి పూల అలంకరణ చేసి.. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. లూయిస్ బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధపడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారన్నారు. బ్రెయిలి లిపి ద్వారా అంధులు చదవగలగటం ప్రారంభించి, తమ జీవితాల్లో స్వావలంబన సాధించారన్నారు. బ్రెయిలి లిపి ఆధారంగా కంప్యూటర్లలో బ్రెయిలి స్క్రీన్ రీడర్‌లు, టచ్ స్క్రీన్ బ్రెయిలి పరికరాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ లిపి 6 బిందువుల ఆధారంగా రూపొందించబడిందని.. ఇది అక్షరాలు, సంఖ్యలు, సంగీతం వంటి వివిధ అంశాలను సులభంగా ప్రదర్శించగలుగుతుందన్నారు. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. సివిల్ సర్వీసుల్లో ర్యాంకులు సాధించి కలెక్టర్లు అవుతున్నారని గుర్తు చేశారు. జిల్లాలో అందులో కోసం ప్రత్యేకంగా సౌండ్ లైబ్రరీ నిర్మాణానికి చర్య లు తీసుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం అంధులకు జ్ఞాపికలు అందజేసి.. బ్లైండ్ స్టిక్స్‌ను పంపిణీ చేశారు.

మొదటి శనివారం వికలాంగులకు ప్రత్యేక ప్రజావాణి..

జిల్లాలోని వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రతీనెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణిని నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా శనివారం నిర్వహించిన ప్రజావాణిలో 14 దరఖాస్తులు అందాయన్నారు. అందులో పెన్షన్ల కొరకు, ఉపకరణముల కొరకు దరఖాస్తులు అందాయన్నారు. వికలాంగులకు ప్రైవేట్ రంగంలో జాబ్‌ల కోసం జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో ఈనెల 8న కలెక్టరేట్ కార్యాలయం ఆడిటోరియంలో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలోని నిరుద్యోలైన దివ్యాంగులు తగిన విద్యార్హతలు గల దృవపత్రాలతో హాజరై.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పద్మజారాణి, జెడ్పీసీఈవో జానకి రెడ్డి, జిల్లా సంక్షేమ అధికాణి, శ్రీమతి కె.లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా అంధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎస్. ప్రవీణ్ కుమార్ ,ఏ లక్ష్మణ్, కే.మహేష్, జ్ఞానేశ్వర్, విట్టల్, జుబేదా, రాంశెట్టి, తదితరులు పాల్గొన్నారు.



కేతకి సంగమేశ్వర ఆలయంలో ఎస్పీ పూజలు

నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయాన్ని సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమృతగుండంలో పాదా చరణ చేసి గర్భగుడిలోని స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు శాలువా పూలమాలతో ఘన ంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, రూరల్ సీఐ హనుమంతు, స్థానిక ఎస్సై నరేష్, ఆలయ ఇన్చార్జి ఈవో శివరుద్రప్ప స్వామి, ఆలయ అర్చకులు తదితరులున్నారు.

ముగిసిన రేజింతల్ జాతర

- ఐదు రోజులపాటు ఘనంగా ఉత్సవాలు
- చివరిరోజున ఆలయాన్ని సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-న్యాల్‌కల్



రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో ఐదు రోజులు పాటు ఘనంగా జరిగిన ఆలయ జయంతి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన స్వయంభూ సిద్ధివినాయక ఆలయం కావడంతో.. సందర్శకులు పెద్దఎత్తున ఉత్సవాలకు తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని.. మొక్కులు తీర్చుకున్నారు. కాగా చివరి రోజైన శనివారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కుటుంబ సభ్యులతో ఆలయాన్ని సందర్శించారు. డీఎస్పీ, సిఐ, ఎస్ఐలు పోలీస్ అధికారులు ముఖ ద్వారం నుంచి ఎస్పీని మర్యాదపూర్వకంగా స్వాగతించారు. ఆలయ గర్భగుడిలో కుటుంబ సమేతంగా ఎస్పీ అభిషేకం, హరతి, ప్రత్యేక పూజలు చేసి మొక్కుకున్నారు. స్వామివారి కళ్యాణం, మహా మంగళహారతి ముగిసిన జయంతి కార్యక్రమాల్లో ఎస్పీ పాల్గొన్నారు. ఆయనకు పురోహితులు స్వామి వారి ఆశీర్వాదం ఇచ్చారు. అనంతరం ఆలయ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీని శాలువాతో సన్మానించారు. భగవంతుడి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా వేద పురోహితులు గిరీష్ జోషి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్,సిబ్బంది, ఆలయట్రస్టకమిటీసభ్యులు తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు సమస్యల పరిష్కరానికి, అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు చేయాలని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ అనిల్ కుమార్‌కు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.50 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదన పెండింగులో ఉందని, రోడ్లు దెబ్బతిని కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే మైత్రి క్రీడా మైదానం, కృషి డిఫెన్స్ కాలనీల లో రూ.42 లక్షలతో నూతన ఓపెన్ జిమ్ (బహిరంగ వ్యాయామశాల)ను నిర్మించాలని కోరారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రజలు స్వేద తీరటానికి రూ.6 కోట్ల వ్యయంతో గాంధీ థీమ్ పార్క్, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ఫ్రీడం పార్కులను నిర్మించడం జరిగిందని, స్థానిక ప్రజలు సేద తీరటానికి పట్టణం మొత్తానికి కేవలం ఈ రెండు పార్కులే ఉన్నాయని, అయితే ఈ రెండు పార్కులలో ప్రవేశం లేకుండా తాళం వేసి మూసివేయడం జరిగిందన్నారు. రూ.6 కోట్లతో నిర్మించినప్పటికి ప్రజలకు అందుబాటులో లేకుండా నిరుపయోగంగా మారాయని, వాటిని సత్వరమే తెరిపించాలన్నారు. ఇందుకు జోనల్ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రూ.50 లక్షల సీసీరోడ్ల నిర్మాణ పనులు, మైత్రి మైదానం, కృషి డిఫెన్స్ కాలనీల్లో ఓపెన్ జిమ్‌లు మంజూరు చేస్తామని చెప్పారన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



అనుదినం జనస్వరం అంటూ.. నిజాలను నిర్భయంగా రాసే దినపత్రిక నవతెలంగాణ అని శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం చైర్మెన్ నరసింహ రాజ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని కడప జిల్లా పొద్దుటూరులో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవస్థానంలో నవతెలంగాణ దినపత్రిక-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిరంతరం ఎన్నో సమస్యల్ని వెలికితీసి ముందు ఉండే నవతెలంగాణ దినపత్రిక సంస్థకు, సిబ్బందికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఆలయం ప్రధాన అర్చకులు సంతోష్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జహీరాబాద్

ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నూతన కమిటీని స్థానిక అతిథి గృహంలో శనివారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షునిగా టింకు మాదిగను నియమించినట్టు నాయకులు అబ్రహం మాదిగ తెలిపారు. అనంతరం అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై మందకృష్ణ మాదిగ నిరంతరం పోరాటం చేసి.. మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్లను సాధించారన్నారు. రిజర్వేషన్లను వర్గీకరించుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు పరుచుకునే దిశలో మాదిగలందరిని చైతన్యం చేసి అంకితభావంతో ఈ ఉద్యమంలో పాల్గొనేలా చేయాలని పిలుపునిచ్చారన్నారు.కాగా ఎమార్పీఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులుగా ఎర్పుల టీంకు మాదిగ, ఉపాధ్యక్షులుగా సోన్నాయిల ప్రశాంత్ కుమార్, నర్సింములు, ప్రధాన కార్యదర్శి గా సుకుమార్ పూలెగారి, కార్యదర్శులుగా సూర్యకాత్, రాజేందర్, ప్రచార కార్యదర్శులుగా లాజర్, సురేష్, రాకేష్, కమిటీ సభ్యులుగా గుండు, మహేష్, కృపరాజ్, సుధాకర్, ప్రభాకర్, నగేష్, చిన్న, ఆనంద్, సురేష్, బాబు, విల్సన్, స్టిఫెన్, ప్రశాంత్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ, జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

ఘనంగా నందారం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నర్సింహగౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం అమీన్‌పూర్‌లోని ఆయన నివాసానికి అభిమానులు, అనుచరులు పెద్దఎత్తున నివాసానికి చేరుకుని పూల బొకెలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైస్ చైర్మన్ నందారం నర్సింహగౌడ్ చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేయించారు. భవిష్యత్తులోనూ మరిన్ని రాజకీయ పదవులు అనుభవించాలని పలువురు ఆకాంక్షించారు. అన్నా ఆపద అంటే.. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా నేనునాంటూ ముందుకొచ్చే నందారం నర్సింహగౌడ్ వంద పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని కోరుకున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాల్టీలకు చెందిన 125 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 25 లక్షల విలువల చెక్కులను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, తహసీలార్లు రంగారావు, రాధ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే నవతెలంగాణ ధ్యేయం



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నవతెలంగాణ దినపత్రిక ముందుకు వెళ్లడం అభినందనీయమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన నివాసంలో నవతెలంగాణ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య దినపత్రికలు వారధిగా పనిచేస్తాయన్నారు. ప్రస్తుత కార్పొరేట్ యుగంలో నేటికీ నవతెలంగాణ ప్రజల పక్షాన నిలవడం అభినందించదగ్గ విషయమన్నారు. ఏ మూలకు ప్రజా సమస్యలు ఉన్నా. తమ అక్షరకలంతో వెలుగులోకి తీసుకొస్తున్న నవతెలంగాణ రిపోర్టర్లకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరింతగా ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, వడ్డె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



టీఎస్‌యూటీఎఫ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ భాస్కర్, ఎంఈఓ విశ్వనాథ్, కాంప్లెక్స్ అధికారి పుండ్లిక్, ఎస్సై శ్రీశైలం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి హరి సింగ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏను ప్రకటించాలన్నారు. సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు వారికి రావాల్సిన డబ్బులను వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఏసుదాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, మండలకార్యదర్శి యాదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ షఫీ, ఊరటి ముత్యం, శ్రీనివాస్‌తోపాటు పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదేశాలతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, మాషు పటేల్, బి. రాజు, రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





టీపీటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాయికోడ్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అంజయ్య.. టీపీటీఎఫ్ మండలాధ్యక్షులు పి. గోపాల్‌తో కలిసి శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. ప్రతీ ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు కౌన్సిలర్లు ఖైరత్ అలి, జ్యోతి, అనంతరావు, శరన్ ,కోటేశ్వర్ ,సునీత, వినోద, నాగరాణి, సునంద, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
HON'BLEPRINCIPAL
JUNIORCIVIL JUDGE
AT: SANGAREDDY
O.S.No.875 of 2024

Between:

Smt.Rayala Swarnalatha and others
...Plaintiff

A N D

The ThasildarPatancheruMandal and another
...Respondents

To,
All concerned
...Respondent No.2

NOTICE

Take notice that, the plaintiff filed the civil suit,suit for declaration of legal heiragainst youand another and the same is stands posted to 21-01-2025at 10.30 a.m., for your appearance before the Hon'ble Principal Junior Civil Judge at Sangareddy, hence you are hereby directed to appeareither in person or through an advocate. In default of your appearance on that day the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//

S.Praveen Reddy
M. Maheshwari
Advocate,
Hyderabad
Cell. 9246546884.

IN THE COURT OF THE
HON'BLE SENIOR CIVIL JUDGE
AT ZAHEERABAD
O.S.NO. 45 OF 2024

Between :
Smt. Voraganti Sheela & others
...Petitioners/Plaintiffs.

AND

The MRO, Thasil dfar Office,Nizampet Mandal Office, Sangareddy Dist, TS. And "3" Others.
...Respondents /Defendants.

To,
4. All Concerned,

Please take notice that the plaintiffs herein have filed a suit for declaration to declare the plaintiffs No.1 and 2 are only legal heirs of S V Nizampetkar @ Shankar Rao Nizampetkar to the extent of ½ share in the suit schedule properties who died on 08-02-2024 and likewise plaintiffs No.3 to 10 are only legal heirs of Late Pandu Rangarao Nizampetkar to the extent of ½ share in the suit schedule properties who died on 01-05-2010. If anybody is having any objections or any claims in the said matter all the agriculture lands herein in respect of Suit Schedule Property i.e., lands in 1).Sy.No.106 A/2 adm Ac.4.21 Gts, 2).Sy.No.1482/A adm Ac.0.06 Gts, 3).Sy.No.103/A adm Ac.1.00 Gts, 4).Sy.No.100/A/2 adm Ac.5.1850 Gts, 5).Sy.No.801/a adm Ac.0.15 Gts, 6).Sy.No.806 A adm Ac.0.18 Gts, 7).Sy.No.814/a adm Ac.0.07 Gts, 8).Sy.No.589 A adm Ac.0.08 Gts, 9).Sy.No.861/A adm Ac.0.05 Gts, 10).Sy.No.863/A adm Ac.0.09 Gts, 11).Sy.No.77/A3 adm Ac.2.36 Gts, 12).Sy.No.800/A adm Ac.0.0550 Gts, 13).Sy.No.807/A adm Ac.0.03 Gts, 14).Sy.No.105A adm Ac.0.28 Gts, 15).Sy.No.102/A adm Ac.1.19 Gts, 16).Sy.No.104/A adm Ac.0.30 Gts, 17).Sy.No.3/A adm Ac.0.05 Gts, 18).Sy.No.78/A admAc.2.1075 Gts, 19).Sy.No.1418/Aadm Ac.0.16 Gts, 20).Sy.No.1481/A adm Ac.0.03 Gts, 21).Sy.No.185 A adm Ac.6.24 Gts, 22).Sy. No. 1069/Aadm Ac. 0.32 Gts, 23). Sy. No. 805/A adm Ac.0.29 Gts, 24).Sy.No.101/A adm Ac.4.21 Gts, Total admeasuring area Ac.34.3225 Gts, Pass Book No.T09160060622, Kata No.940, Situated at Nizampet Village, Nizampet Mandal, Sangareddy District, TS., they should appear before this Hon'ble Senior Civil judge Court at Zaheerabad on 28-01-2025 at 10:30 a.m. either in person or through counsel, failing which, the matter will be decided ex-parte as per law.

//By order of the court//

N.MURALI MOHAN
ADVOCATE
MOB: 9177222913

నిజాలను నిర్భయంగా రాసేది నవతెలంగాణ

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నిజాలను నిర్భయంగా రాసేది నవతెలంగాణ దినపత్రిక అని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో 2025 సంవత్సర నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికీ అప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరారం నర్సింలు సుధాకర్ రెడ్డి, కొండి మల్లేష్ నవతెలంగాణ విలేకరి శ్రీనివాస్, ఏడివిడి ఇంచార్జ్ మైపాల్ తదితరులు ఉన్నారు.

పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

- తపస్ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-పాపన్నపేట

ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ ప్రకటించాలని తపస్ మండల అధ్యక్షుడు మంగ నర్సింలు డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ప్రతాపరెడ్డి తపస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, కూర్తి వాడ, కొత్తపల్లి హెచ్ఎంలు శ్రీనివాసరావు, దత్తు రెడ్డి, తపస్ నాయకులు, తులసి రామ్ రాజశేఖర్ దుర్గ ప్రసాద్, ఈగశ్రీనివాస్, కనకారెడ్డి, అనిల్, యాదయ్య, మోహన్ రావు, ఇందిరా, పద్మ, మునవత్ రజిత, లక్ష్మి,అంజా గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత చేతిలో దేశ భవిష్యత్తు

- ఓఎస్డి మాజీ ఎస్పీ మల్లారెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

యువత చేతిలో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని ఓఎస్డి మాజీ ఎస్పీ మల్లారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కృషి విజ్ఞాన గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెరుగైన సమాజం కోసం యువకుల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణం పాఠశాల గదిలో ఉంటుందన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలన్నారు. యువత అనుకుంటే సాధించలేనిదేది లేదన్నారు. భారత దేశంలో సుమారు 60 శాతం మించి యువత ఉందన్నారు. విద్యార్థులు పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకొని అందరికీ ఆదర్శంగా నిలిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, కృషి విజ్ఞాన గ్రామీణ సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతం, సీఐ జాన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో 2025 టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి సాంగని యాదగిరి ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాతూరి కిరణ్ కుమార్, కమ్మరి శ్రీనివాస్, జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు మహేందర్, వెంకటస్వామి, సుచిత్ర రాణి, వందన, దేవయ్య, ప్రవీణ్, పాల్గొన్నారు.

రికవరీ ఫోన్లు అందజేత



నవతెలంగాణ-పాపన్నపేట

సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన నలుగురు బాధితుల ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో సంబంధితులకు సెల్ ఫోన్లు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఫోన్ పోయిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సెల్‌ఫోన్లు జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

వార్షికోత్సవంలో అన్నదానం



నవతెలంగాణ-టేక్మాల్

ప్రసిద్ధిగాంచిన రాజ రాజేశ్వరి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా, ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత వారం రోజుల నుంచి వార్షికోత్సవాలు కుంకు మార్చన, దీపారాధన, పత్రాభిషేకం, వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయం ఆవరణంలో ఆలయ చరిత్రను అందుబాటులో ఉంచి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. గత 50 సంవత్సరాల నుండి ఆలయ వార్షికోత్సవము నిర్వహిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాలలో పాల్గొన్నారు

వేగంగా పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

- దంపతులకు స్వల్పగాయాలు



నవతెలంగాణ-శివ్వంపేట

అతివేగంగా వెచ్చిన కారు పంట పొలాలలోకి దూసుకెళ్లిన ఘటన మండలంలోని పాంబండ శివారులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్, నర్సాపూర్ ప్రధాన రహదారి నుంచి ఉసిరికపల్లి చౌరస్తా మీదుగా పోతులబోగూడ చౌరస్తా వరకు డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. వెల్దుర్తి మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకాంత్ గౌడ్, డాక్టర్ లక్ష్మీ దంపతులు కారులో వెల్దుర్తి నుంచి ఉసిరికపల్లి వైపు కారులో వస్తుండగా పాంబండ సబ్ స్టేషన్ దాటి రాగానే ప్రమాదవశాత్తు కారు వ్యవసాయ పొలాల్లోకి దూసుకెళ్లి బురుదలో పడిపోయింది. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు వెంటనే కారును బురుదలో నుంచి బయటకు తీసి కారులో ఉన్న శ్రీకాంత్ గౌడ్ దంపతులను బయటకు తీశారు. స్వల్ప గాయలతో బయటపడ్డ బాధితులను వెల్దుర్తిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

బగలాముఖీ శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-శివ్వంపేట

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీ బగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ దంపతులు శనివారం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి హరిద్రార్చన, అభిషేకం, రుద్రయామల, బగలా అష్టోత్తర శతనామర్చనలతో, ప్రత్యేక పూజలు నిర్వహిచి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారి మహమంత్ర హోవనము నిర్వహించారు. ప్రత్యేక పూజలలో తాజామాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, పత్రాల శ్రీనివాస్ గౌడ్, సూర్యం కుమార్ గౌడ్ దంపతులు, మానస, శివకృష్ణ, మాధురి, అభినవ్, శ్రీరామ్, నిర్వాన్, ఐరా, ప్రణయ్, రాజశ్రీ, పద్మిని, రాఘవేందర్, అతిషయ్, అభ్యుదయ్, శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, వివేక్ శర్మ, కమలేష్ పండిత్, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ కిష్టయ్య మృతి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లెంక కిష్టయ్య (57) అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. లెంక కిష్టయ్య మూడుసార్లు సర్పంచ్‌గా, ఒక్కసారి ఆయన భార్య ఎంపీటీసీగా గెలుపొంది పప్రజలకు సేవలు అందించి మండలంలో సీనియర్ నాయకుడిగా మంచి పేరు సంపాదించుకున్నారు. దాతల సహకారంతో స్థలం సేకరించి గ్రామపంచాయతీ నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. లెంక కిష్టయ్య అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురాం గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచులు యామి రెడ్డి, సాయిలు, భాగ్యలక్ష్మి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిల్ పాషా, మొండి పద్మరావు, నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సాప సాయిలు, సాయ గౌడ్ సిద్దిరెడ్డి వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై సంతాపం ప్రకటించారు.

యాసంగి పంటకు సాగు నీరందించాలి

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-మెదక్

ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా యాసంగి పంటకు చివరి కట్టుకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధికారులను ఆదేశించారు. శనివారం ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్ట్ సింగూరు ద్వారా సాగు నీరు అందించడంలో భాగంగా ఘన్‌పూర్ ఆయ కట్టు 21,625 హెక్టార్లు సాగవుతుందన్నారు. మొదటి విడతగా సాగునీరు విడుదల చేశామన్నారు. జనవరి నుంచి ఏప్రిల్ మాసం వరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద 10 చెరువులకుగాను 500 ఎకరాల ఆయ కట్టుకు సాగునీరు అందుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో2694 మైనర్ ఇరిగేషన్ చెరువులకుగాను 1,25,138 ఎకరాలు సాగవుతుందని తెలిపారు. యాసంగి రైతులు సన్నధాన్యం పండించే విధంగా ప్రాధాన్యత కల్పించాలని సాగునీరు అందించడంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈఆర్ శ్రీనివాసరావు, డిఇ శివ నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గోమారం పీఏసీఎస్ బ్యాంక్ కొనసాగించాల్సిందే

- గోమారం రైతుల డిమాండ్



నవతెలంగాణ-శివ్వంపేట

ఎన్నో ఏండ్ల క్రితం రైతుల శ్రేయస్సు కోసం ప్రారంభించిన గోమారం పీఏసీఎస్ బ్యాంకును ప్రభుత్వం తిరిగి కొనసాగించాలని గోమారం రైతులు, బ్యాంక్ ఖాతాదారులు శనివారం డిమాండ్ చేశారు. రైతుల పక్షాన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ 1963 సంవత్సరంలో వంద మంది ఖాతాదారులతో విశాల పరపతి సంఘం పేరుతో గోమారంలో రైతులు బ్యాంక్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఇందులో గోమారం, నవాబ్ పేట, సికింద్లాపూర్, పెద్దగొట్టిముక్కుల, చెన్నాపూర్, చెంది, బిజిలిపూర్, గంగాయిపల్లి, పరికిబండ, ప్రస్తుత గుమ్మడిదల మండలం కానుకుంట, కొత్తపల్లి రెవిన్యూ గ్రామాలకు చెందిన రైతులు సభ్యత్వం తీసుకుని ఖాతాదారులుగా చేరి సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. 1987లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయడంతో విశాల పరపతి సంఘం కాస్త అధికారికంగా గోమారం కో ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో పీఏసీఎస్ బ్యాంకుకు 2004లో స్వంత భవనం నిర్మించగా అప్పటి జిల్లా మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ప్రారంభించారని తెలిపారు. 2006 సహకార సంఘం ఎన్నికలలో ప్రభుత్వం గోమారం బ్యాంకును శివ్వంపేట సోసైటీ బ్యాంకులో కలిపారన్నారు. గోమారం పరిసర గ్రామాలలో పూర్తిగా వ్యవసాయంపైనే రైతులు ఆధారపడి జీవిస్తుంటారని, రైతులకు మరింత మేలు చేయడానికి ప్రభుత్వం తిరిగి గోమారం సహకార సంఘం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

శ్రద్ధగా చదువుకొని పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలి

- ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-మనోహరాబాద్

పదో తరగతిలో విద్యార్థులు శ్రద్ధగా చదివి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి విద్యార్థులకు సూచించారు. మండలంలోని కాళ్లకల్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వివిధ పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి బోధన అందించి మంచి ఉత్తీర్ణతను సాధించే విధంగా బోధించాలని సూచించారు. అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు శ్రద్ధతోపాటు టెన్ బై టెన్ ఉత్తీర్ణత లక్ష్యంగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో, విద్యార్థులు పాల్గొన్నారు.



అర చేతిలో అంతర్జాలంతో జాగ్రత్త



నవతెలంగాణ-మెదక్

అరచేతిలో ఉన్న ఆన్లైన్‌తో జాగ్రత్తగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలకు గురైన సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలి కోరారు. ఇటీవల మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన సైబర్ నేరాన్ని ప్రస్తావిస్తూ... ఒక వ్యక్తి ఫోన్ బాలానగర్ వద్ద దొంగిలించబడగా, నెల రోజుల తరవాత కొత్త సిమ్‌ని తీసుకొని రిచార్జ్ చేసాడని తెలిపారు అనంతరం 3 రోజుల తరవాత ఎటిఎం వద్ద నగదును డ్రా చేసి, బ్యాలెన్స్ చెక్ చేయగా బ్యాలెన్స్ తక్కువగా వున్నట్లు గుర్తించి వెంటనే మిని స్టేట్మెంట్ తీసుకున్నాడు. సుమారు లక్ష రూపాయలు మూడు రోజులలో ఆరు ట్రాన్సాక్షన్లు జరిగినట్టు గుర్తించాడు. వెంటనే బ్యాంక్ ప్రధాన బ్రాంచ్‌కు వెళ్ళి చెక్ చేయించాడు. బాధితుడు సైబర్ నేరానికి గురైన విషయాన్ని గమనించి అతను 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చేయ వద్దన్నారు

నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం



నవతెలంగాణ-చిలిపిచెడ్

పాఠశాలలకు విద్యార్థులు సక్రమంగా హాజరయ్యేలా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంఈఓ విటల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బట్టు తండా, రాందాస్ గూడ, గంగిరెద్దులగూడెం, సోమక్కపేట గ్రామాలను సందర్శించి మండలంలోని పాఠశాలకు సరిగా రాని విద్యార్థులకు, డ్రాపౌట్స్ విద్యార్థులను కలిసి పాఠశాలలకు తీసుకొచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై వారి పిల్లలను సక్రమంగా గ్రామాలలోని పాఠశాలకు పంపాలని కోరారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి విద్యార్థుల నాణ్యతను మెరుగుపరచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్



నవతెలంగాణ-మనోహరాబాద్

భార్యగా సహజీవనం చేస్తున్న ఆమెను గత రెండు సంవత్సరాల క్రితం హత్య చేసి పారిపోయిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రంగ కృష్ణ తెలిపారు. శనివారం మనోహరాబాద్‌లోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సూరజ్ కుమార్ చంద్ర వంశీ అనే వ్యక్తి 2015లో నీతూ దేవిని వివాహం చేసుకోగా వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్టు తెలిపారు. అతను బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో రిక్షా అద్దెకు తీసుకొని నడుపుచుండగా రజినీ దేవి అనే మహిళతో పరిచయం ఏర్పడిందని తెలిపారు. వారిద్దరు కొద్దిరోజులుగా ముజఫర్‌పూర్‌లో సహజీవనం చేశారన్నారు. అక్కడ నుంచి వారిద్దరు కలిసి హైదరాబాద్‌లో కొన్ని రోజులు ఉండి వారు 2023 అక్టోబర్ నెలలో మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ శివారులోని గీతా ప్యానెల్ ప్రొడక్ట్స్ కంపెనీకి వచ్చి భార్యాభర్తలమని చెప్పి కంపెనీలో పని చేయడం ప్రారంభించారు. కంపెనీలో పనిచేస్తున్న సమయంలో డబ్బుల విషయంలో వీరి మధ్య గొడవలు జరిగాయన్నారు. 2023 నవంబర్ 18న కిరాణా సామాను, మద్యం కొనుగోలు చేసి, వారి గదికి తిరిగి వెళ్ళి మద్యం సేవిస్తూ రజనీ దేవిని డబ్బు అడిగినట్టు తెలిపారు. అందుకు ఆమె నిరాకరించి, నీవు కాకపోతే నేను మరొకరితో కలిసి ఉంటానని చెప్పగా ఆమె మాటలకు కోపోద్రిక్తుడైన అతను ఆమెను చంపి డబ్బులు తీసుకోవాలని నిర్ణయించుకున్నాడన్నారు. స్నేహంగా నటిస్తూ, ఆమె చున్నిని గొంతుకు చుట్టి ఊపిరాడకుండా చేసి చంపేసి. ఆమె జీతం డబ్బులలో నుంచి రూ.7 వేలు తీసుకుని, గదికి తాళం వేసి, పారిపోయినట్టు తెలిపారు. దొంగిలించిన డబ్బులో నుంచి రూ.1500లు ఉపయోగించి, అతను ఒక ఫోన్‌ను కొనుగోలు చేశాడు. మిగిలిన రూ.5500 ఢిల్లీలో తన వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసుకున్నాడన్నారు. చంద్ర వంశీ మళ్ళీ పనికోసం తిరుగుచుండగా ఈ నెల మూడున తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, సిబ్బంది కలసి చాకచక్యంగా నేరస్తున్ని పట్టుకొని దొంగిలించిన సొత్తులో నుంచి కొనుగోలు చేసిన సెల్‌ఫోన్ రికవరీ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్టు సీఐ రంగ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు లక్షల ఎల్ఓసి పత్రం అందజేత



నవతెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఉప్పల మల్లేశం పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు . అయితే ప్రభుత్వం నుంచి మంజూరైన రెండు లక్షల ఎల్ఓసి పత్రాన్ని శనివారం హైదరాబాద్‌లోని సునీత రెడ్డి నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్, లింగాపూర్ గ్రామస్తులు అశోక్, లక్ష్మీ నరసయ్య ,విట్టల్ ,లింగం తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామాభివృద్ధితో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కూచారం కార్యదర్శి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని కూచారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలంటు వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యంపై అజాగ్రత్తగా ఉండకూడదని ఎప్పటికప్పుడు చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. గ్రామంలో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలున్నా వారి దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కరోనా లాంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేతులను కడుక్కోవడం తోపాటు శుభ్రతను పాటించాలని దాంతో వ్యాధులను అరికట్టవచ్చని సూచించారు. గ్రామ ప్రజలు గ్రామ పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని కార్యదర్శి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- డీఎస్పీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజలు మొబైల్ ఫోన్లు ఎక్కడైనా అనుకోకుండా పోతే, లేక ఎవరైనా దొంగలిస్తే సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకుంటే పోయిన ఫోన్‌లను తిరిగి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేస్తామని తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు సిఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను రికవరి చేయడంతో పాటు పోలీస్ శాఖలో ప్రత్యేకంగా సిఆర్ పోర్టల్ నిర్వహణకు ఓ కానిస్టేబుల్‌ను నియమించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరుగుతుందన్నారు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామా లకు చెందిన పలువురు బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 25 మంది ఫోన్లను రికవరీ చేసి వారికి తిరిగి అందజేశామని తెలిపారు. సిఈఐఆర్ పోర్టల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సోషల్ టాలెంట్ టెస్ట్‌కు జెడ్పీహెచ్ఎస్ వెంకటాయపల్లి విద్యార్థి ఎంపిక

- 10వ తరగతి విద్యార్థి డి.విశాల్‌కి జిల్లా స్థాయి ద్వితీయ స్థానం

నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయపల్లి 10వ తరగతి విద్యార్థి డి.విశాల్ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సిద్ధిరాములు మార్గదర్శనంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం రోజున మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ద్వారా మెదక్‌లో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లావ్యాప్తంగా హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో ప్రతిభా పాటవ పరీక్షలను నిర్వహించి, తుది ఫలితాలను వెల్లడించారు. అనంతరం వెల్లడించిన తుది ఫలితాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. తూప్రాన్ మండలానికి చెందిన జెడ్పీహెచ్ఎస్ వెంకటాయపల్లి విద్యార్థి డి.విశాల్‌కు తెలుగు మీడియంలో సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించడంతో జిల్లా విద్యాధికారి రాధాకిషన్ బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. పాఠశాలకు చెందిన డి.విశాల్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంతో ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ పి.శారద,ఉపాధ్యాయ బృందం శివకుమార్, రతన్, వసుధ, రవీందర్, జ్యోతి,పద్మ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గైడ్ టీచర్ జి.సిద్ధిరాములు, విద్యార్థి డి.విశాల్ కి అభినందనలు తెలియజేశారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- అల్లాదుర్గం సీఐ రేణుక



నవతెలంగాణ-టేక్మాల్

ప్రతి ఒక్క పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అల్లాదుర్గం సీఐ రేణుక అన్నారు. శనివారం టేక్మాల్‌లో వాహనదారుల సదస్సులో మాట్లాడారు రోడ్డు భద్రత వారోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాలనుసారంగా అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డుపై నడిచే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే, ప్రమాదాలు తక్కువగా జరుగుతాయని చెప్పారు. అతివేగం ప్రమాదకరమని నిధానమే ప్రధానంగా వెళ్తే తమను నమ్ముకున్న వారు, మీరు సంతోషంగా ఉంటారని చెప్పారు. అతివేగం వలన ప్రమాదాలు జరిగే కుటుంబం పెద్దదిక్కు కోల్పోవాల్సి వస్తుందన్నారు. వాహనం నడిపే ప్రతి వాహనదారుడు లైసెన్ ఆర్ సి బుక్ హెల్మెట్ తప్పనిసరి వెంబడి ఉంచుకోవాలని చెప్పారు. చెకింగ్ అధికారులు చెక్ చేస్తున్నప్పుడు వీటిని తప్పనిసరిగా చూపించాలన్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే వాహనదారులకు జైలు శిక్ష విధిస్తామని ఆమె హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష అనుభవిస్తారన్నారు. సీఐ వెంట ఎస్సై రాజేష్, సిబ్బంది ఉన్నారు.

గూడూరును మరో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా దత్తపంచాయతనం
- శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్



నవతెలంగాణ- శివ్వంపేట

మండలంలోని గూడూరు గ్రామంలో స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్-అంజమ్మ స్మారకార్థం నిర్మితమవుతున్న శ్రీగురుపీఠంలో ప్రపంచంలోనే ఎక్కడ లేనివిదంగా దత్త పంచాయతనం, షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు అన్నారు. శనివారం సాయిబాబా ఆలయ గర్భగుడి నిర్మాణానికి విరాళాలు అందించిన దాతల స్వహస్తలతో సాయిరాం నామం గల ఇటుకలతో నిర్మాణానికి మంత్రోక్తంగా శ్రీకారం చుట్టారు. అంతకు ముందు శ్రీగురుపీఠం బాలలయంలో దత్తపంచాయతనం, సాయినాథునికి శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులతో ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే శివ్వంపేట, గూడూరు ప్రాంతాలను గొప్ప ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే మొదటగా శివ్వంపేటలో శ్రీబగలాముఖీ శక్తిపీఠం చేపట్టామని, అమ్మవారి శక్తిపీఠం నేడు ప్రపంచ ఖ్యాతిని గడించిందన్నారు. తదుపరి గూడూరులో శ్రీగురుపీఠం నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. త్వరతగతిన నిర్మాణాలను కూడ పూర్తి చేస్తామన్నారు. మార్చి నెలలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, మాజీ సర్పంచులు స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు సూర్యం కుమార్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్, యాదగిరి యాదవ్, బల్కంపేట భాస్కర్, ఆలయ శిల్పి బాలసుబ్రమణ్యం, బాసంపల్లి రామగౌడ్,పైనం యాదగిరి, కములయ్యగారి అర్జున్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
ఆదివారం | 05 జనవరి 2025 | www.navatelangana.com

ప్రజల ఆస్తులను కారుచౌకగా ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారు

-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-సిద్ధిపేట

కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ ప్రజల ఆస్తులను కారు చౌకగా ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికి సంస్కరణలు తీసుకొస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలలో ఆయన మాట్లాడుతూ ఆదాని పవర్ ప్లాంట్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఒప్పందం చేసుకున్నారని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయకుండా ఉద్యమించడానికి సీఐటీయూ ముందు ఉంటుందన్నారు. పోరాడితేనే హక్కుల సాధన, సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అన్న ఆ ప్రభుత్వం విద్యుత్ కార్మికులను పట్టించుకోలేదని, తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీ ఇచ్చి నెరవేర్చడం లేదని అన్నారు. ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం జరుగుతాయన్నారు.

ఉద్యోగులు మాత్రమే పోరాడితే ప్రయివేటీకరణ ఆగదు

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్ధిపేట

విద్యుత్ ఉద్యోగులు మాత్రమే పోరాడితే ప్రైవేటీకరణ ఆగదని, ప్రజల భాగస్వామ్యం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ఒక శాఖను ఏర్పాటు చేసిందంటే, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం అంటే దేశాన్ని అమ్మడం అని అన్నారు. ప్రైవేటీకరణ జరిగితే జరిగే నష్టాలను ప్రజలకు వివరించాలని, కాంట్రాక్టు కార్మికులు అంటే గతంలో ఎవరు పట్టించుకునే వరు కాదని, సీఐటీయూ అండగా ఉండడంతో ఇప్పుడు అందరూ మద్దతు ఇస్తున్నారన్నారు. విద్యుత్ ఉద్యోగులకు, కార్మికులకు సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన పలువురు నాయకులు



నవతెలంగాణ-సిద్ధిపేట

సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ చేనేత వీవర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి రోజురోజు ఆదరణ పెరుగుతుందని అన్నారు.



నవతెలంగాణ-జగదేవపూర్

సీఎం రేవంత్ రెడ్డినీ హైదరాబాద్‌లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి యాదగిరి. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో గడిలా పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని అన్నారు. ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రజా పాలన నడుస్తుందన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని తహశీల్ కార్యాలయానికి తరలించామని తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి శనివారం తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని యజమానులకు రూ.15 వేలు జరిమాన విధించామని తహశీల్దార్ వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘించి ఇసుక రవాణ సాగిస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని తహశీల్దార్ హెచ్చరించారు.

జాలపల్లి గ్రామంలో 6న ఇసుక వేలం

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో మోకు రామకృష్ణారెడ్డి, అనే వ్యక్తి 16 ట్రాక్టర్ల ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తన వ్యవసాయ భూమిలో నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేసిన ఇసుకను ఈనెల 6న ఉదయం 11 గంటలకు జాలపల్లి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలంపాట వేయనున్నట్లు తహసీల్దార్ మధుసూదన్, శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనేవారు రూ.10వేల డిపాజిట్ చేయాలని, వేలంలో అత్యధికంగా ధర పాడిన వ్యక్తికి ఇసుకను అప్పగించడం జరుగుతుందని తెలిపారు. వేలంలో ఇసుకను దక్కించుకున్న వినియోగదారుడు 24 గంటల్లోపు వేలం పాట పాడిన రూపాయలు చెల్లించి ఇసుక తీసుకువెళ్లాలని తెలిపారు.

దుడ్డెపై హైనా దాడి



నవతెలంగాణ-మద్దూరు

దుడ్డేపై హైనా దాడి చేసిన సంఘటన దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తిగుళ్ల సంపత్, తన వ్యవసాయ బావి వద్ద దుడ్డేను కట్టేసి ఇంటికి వచ్చి శనివారం ఉదయం భావి వద్దకు వెళ్లి చూడగా దుడ్డే మృతి చెంది ఉండడంతో హైనా దాడి చేయడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్ధిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సిద్ధిపేట జిల్లా శాఖ 2025 - డైరీ, క్యాలెండర్‌ను జిల్లా ఖజానా శాఖాధికారి చంద్రు నాయక్ తన కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల జీవన ప్రమాణ పత్రములు, పెండింగ్ పెన్షన్లు, మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లులు, సీపీపీ మొదలగు సమస్యలను జిల్లా ఖజానా అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పెన్షనర్ల ఏ సమస్యలనైనా పరిష్కరిస్తానని డీటీవో హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్‌టీవో నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ .రాజిరెడ్డి, జి.మహంకాళి, ఎ.భూంరెడ్డి, జె.సత్యం, కాంతయ్య పాల్గొన్నారు.

ఎస్జీటీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రాయపోల్

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం 2025 నూతన క్యాలెండర్ శనివారం రాయపోల్ మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి న త్యానా రా య ం ణ రె డ్డి ఆవిష్కరించారని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు జి. భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషకరమని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సమస్యలు ఐక్యత కోసం ఎస్జీటీయూ సంఘం పనిచేయాలని సూచించారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకై ఎస్జీటీయూ ఏర్పడిందని ప్రతి ఉపాధ్యాయుడు ఎస్జీటీయూలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీయూ రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎస్జిటి ఉపాధ్యాయులు నరేష్, కరుణాకర్, తిరుపతి, అర్జున్, శ్రీకాంత్, మల్లికార్జున్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం పాలనతో బాధ్యతలు తెలుస్తాయి

నవతెలంగాణ-కొండపాక

విద్యార్థులు స్వయం పరిపాలనతో బాధ్యతలను గుర్తిస్తారని కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాల ప్రధాన ోపాధ్యాయుడు భైరయ్య పేర్కొన్నారు. శనివారం పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా వి.మహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారిగా ఉమర్, ప్రధానోపాధ్యాయులుగా ఎస్. అభివర్షిక, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరము జరిగిన సమావేశంలో విద్యార్థులు సబ్జెక్టు వారిగా మంచిగా బోధించిన ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



వారం రోజుల్లో కూటిగలకు గోదావరి జలాలు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

వారం రోజుల్లో కూటిగల్ గ్రామంలోని నల్లచెరువుకు గోదావరి జలాలు తీసుకువస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట, తహసీల్దార్ కార్యాలయంలో 54 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, 6 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన వద్దకు ఎవరు వచ్చినా పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిని మరమ్మతులు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. దూల్మిట్ట, మండలంలోని పలు గ్రామాల్లోని చెరువులను గోదావరి నీళ్లతో నింపుతానని తెలిపారు. అదేవిధంగా లద్నూర్, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దండు సోమయ్య, దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో వారిని ఎమ్మెల్యే పరామర్శించారు. దూల్మిట్ట మండలంలోని గుండె కన్నయ్య, అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహం వద్ద ఎమ్మెల్యే నివాళులర్పించి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, తహసీల్దార్లు మధుసూదన్, ఏజీ రహీం, ఎంపీడీవో రామ్మోహన్, బీఆర్ఎస్ మద్దూరు,దూల్మిట్ట, మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్,మంద యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాచకుని పద్మ వెంకట్ గౌడ్, దూల్మిట్ట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను సన్మానించిన తహసీల్దార్

నూతన సంవత్సర సందర్భంగా దూల్మిట్ట తహసీల్దార్ కార్యాలయానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రావడంతో తహసీల్దార్ మధుసూదన్, ఆయనను శాలువతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఆర్ఐ రవీందర్, సిబ్బంది తదితరులున్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్
- మహాసభల జయప్రదం కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ-దుబ్బాక

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడుతూనే, రాష్ట్ర అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ పేర్కొన్నారు. సమస్యలపై ప్రజలను సంఘటిత పరుస్తూ, లౌకిక, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకై అవినీతి, నిరుద్యోగానికి వ్యతిరేకంగా, కార్మిక, రైతాంగ హక్కుల రక్షణ, కనీస వేతనాల కోసం అనునిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని స్పష్టం చేశారు. ఈనెల 25నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం దుబ్బాకలో ఇంటింటా ప్రచారం చేస్తూ విరాళాలు సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం ప్రజా స్వామ్యం, లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని నొక్కి చెప్పారు. మహాసభల విజయవంతం కోసం గత 15 రోజులుగా విరాళాలు సేకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. సీపీఐ(ఎం)ను ఆదరించి ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారి వెంట సీపీఐ(ఎం) దుబ్బాక పట్టణ, మండల కార్యదర్శులు కొంపల్లి భాస్కర్, సింగిరెడ్డి నవీన, నాయకులు బత్తుల రాజు, లక్ష్మీనరసయ్య, మహేష్, మెరుగురాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

అక్షర పాఠశాలలో స్మార్ట్ తరగతి గది ప్రారంభం

- పట్టణాల్లో అందే విద్య నేడు అక్షర పాఠశాలలో లభ్యం
- మండలంలో మొదటి స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభం



నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో శనివారం వచ్చే 2025 - 26 విద్యా సంవత్సరంకు నూతన ఆదర్శ తరగతి గదిని మండల ఎంఈఓ మాధవరెడ్డి, కాంప్లెక్స్ హెచ్.ఎమ్ సైదులుతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన విద్య విధానాన్ని కొనసాగించడం గొప్ప విషయమన్నారు. జగదేవపూర్ లో ఈ ప్రొపెల్ అత్యాధునిక సిస్టం అక్షర పాఠశాల వాళ్ళు తీసుకోవడం సంతోషం అని యాజమాన్యాన్ని అభినందించారు. కరెస్పాండెంట్ రామస్వామి మాట్లాడుతూ అక్షర పాఠశాల యాజమాన్యం విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం కట్టుబడి ఉందన్నారు. ప్రతి తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కు తోడ్పాటు అందించాలి అన్నారు. పట్టణాల్లో అందించే విద్య అక్షర పాఠశాలలో అందించడానికి జయమాన్యం సిద్ధమైందని తెలిపారు. అక్షర పాఠశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల కు శిక్షణ నైపుణ్యాన్ని నేర్పించి ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఇంచార్జి రేణుక , ప్రొపెల్ సిద్దిపేట జిల్లా ఇంచార్జి ఉదయ్ ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్ కొరకు కలెక్టరేట్ ఎదుట నిరసన

- జేఏసీ చైర్మెన్ వకుళా భరణం నర్సయ్య పంతులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో రేపు (సోమవారం)సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయ నున్నట్లు జేఏసీ చైర్మెన్ వకుళా భరణం నర్సయ్య పంతులు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా చేయాలని గత 8ఏండ్లుగా చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట, చేర్యాల పట్టణ ప్రజలు అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. డివిజన్ ఏర్పాటు కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, సోమవారం జరిగే నిరసన కార్యక్రమంలో బీఆర్ ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం), టీడీపీ, టీఎంఆర్‌పీఎస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు పాల్గొంటు న్నాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా జరిగే ఈ నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టీపీటీఎఫ్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలేకు నివాళులు

నవతెలంగాణ-సిద్ధిపేట : మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జోన్ ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ కార్యాలయం ఉపాధ్యాయ భవన్‌లో శనివారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్స్ వజ్రమ్మ, గంగా భవానిలు మాట్లాడుతూ సమాజంలో సగ భాగంగా ఉన్న స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయురాలన్నారు. రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువు కోసం, మహిళల అభ్యుదయం కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి అని అన్నారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి, జోన్ కన్వీనర్ ఏ సత్యనారాయణలు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలు, తను ఆకాంక్షించిన ఆశయాలు, సిద్ధాంతాల కొరకు టీపీటిఎఫ్ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఆర్.పద్మయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల జీవిత చరిత్రలను ఈనాటి బాలికలకు తెలియజేసి, వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు ఉందన్నారు. వసంత వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో నాయకులు సుకన్య, శోభారాణి, వనిత ,కౌసర్ సుల్తానా, శ్రీలత, ఉమ, విద్యారాణి,రాష్ట్ర కౌన్సిలర్ జి.జానకి రాములు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు పొనమల్ల రాములు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు



అందరూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజలతో పాటు తమ కుటుంబాన్ని అమ్మ దీవెనలతో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వ్రతాలు నిర్వహించినట్టు మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఇంటిలోప్రతి ఏటా లాగా గోదా కళ్యాణం, సత్యనారాయణ వ్రతం, సంతోష్ మాత పూజలు ఈసారి కూడా నిర్వహించామని అన్నారు. ఇంటిలో పలు రథోత్సవాలు నిర్వహించి సుమారు 200 మందికి పైగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప మాలదారుల కు దీక్ష నిర్వహించారు. మరో 20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర,గజ్వేల్ అభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మార్కెట్ డైరెక్టర్‌లు, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలి దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

రాష్ట్రప్రభుత్వం కొత్త మెనూ ప్రకటించిన అమలు చేయకుండా విద్యార్థులకు పాత మెనూను అమలు చేస్తున్నా వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏఓ రెహ్మాన్‌క ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పైన వినపత్రం ఇచ్చినారు. అనంతరం సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన నూతన మెనూను విడుదల చేసి దాదాపు రెండు నెలలకు దగ్గరకు కావొస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్క హాస్టల్లో కూడా అమలు చేయకుండా పాత మెనూ అమలు చేస్తున్నారు. కోస్మటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచినప్పటికీ హాస్టల్లో అదే పాత మెనూ అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల కడుపులు కొడుతూ నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా విద్యార్థులను నాణ్యమైన భోజనంని దూరం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించాలని లేని పక్షాన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోనేరు ప్రవీణ్ , సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను తదితరులు పాల్గొన్నారు.

చట్ట బద్దతతో కూడిన ఎమ్మెస్పీని ప్రకటించాలి

- ఆర్డీవో కార్యాలయం ముందు రైతు రక్షణ సమితి నాయకుల నిరసన



నవతెలంగాణ-సిద్ధిపేట

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీయే కూటమి రైతు వ్యతిరేఖ విధానాలు మానుకొని చట్ట బద్దతతో కూడిన ఎమ్మెస్పీ ప్రకటించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు మారెడ్డి రామలింగా రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ రైతు నాయకుడు జగ్ జిత్ సింగ్ దల్లేవల్లే కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాలపైన నిరసనగా చేపట్టిన నిరాహార దీక్షకు 41వ రోజునకు చేరుకున్నదన్నారు. వారి ఆరోగ్యం పూర్తిగా క్షీణించినప్పటికి కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతులు తీవ్రంగా పరిగణిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల శ్రమను దోచుకోవడం మానుకొని, రైతులు పండించిన వంటలకు న్యాయమైన, చట్ట బద్ధత కూడిన ఎమ్మెస్పి నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక్క అడుగు ముందుకు వేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చెయ్యాలని కోరారు. లేనిచో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర రైతుల విశ్వాసాన్ని కోల్పోతారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య, యాదం రావు, దేవేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్, మోహన్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు మోడీ సర్కార్ యత్నం

- ఆనాటి విద్యుత్ పోరాటమే విద్యుత్ రంగాన్ని కాపాడింది
- నాటి పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు తెలవాలి
- ఆహ్వానసంఘం చైర్మెన్ సుధా భాస్కర్ సందేశం



నవతెలంగాణ-సిద్ధిపేట

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంస్థల మాదిరిగానే విద్యుత్ రంగాన్ని అదానీ, అంబానీలకు కట్టబెట్టాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని, దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల ఐక్యత, పోరాటాల ఫలితంగానే మోడీ ఆటలు సాగట్లేదని ఆహ్వానసంఘం చైర్మెన్, నవతెలంగాణ దినపత్రిక ఎడిటర్ సుధా భాస్కర్ తన సందేశంలో తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని విపంచిలో రెండు రోజుల పాటు జరుగనున్న టీజీయూఈఈయూ రాష్ట్ర నాలుగో మహాసభలో ఆయన తన సందేశాన్ని ఇవ్వాల్సి ఉండగా, అనారోగ్య కారణంతో మహాసభలకు హాజరు కాలేదు. ఆ సందేశాన్ని టీజీయూఈఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ చదివి వినిపించారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమం స్ఫూర్తి ఇప్పటి వరకు ఆ రంగాన్ని కాపాడుతూ వచ్చిందన్నారు. ఆ ఉద్యమం తర్వాత ప్రభుత్వాలు కరెంటు పేరెత్తాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ నాటి ఉద్యమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పాత్ర కీలకమైందన్నారు. విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగ, కార్మిక సంఘాల మధ్య ఐక్యత సాధించి, ఉద్యమ నిర్మాణం కోసం అప్పటి యూనియన్ నాయకత్వం అనేక త్యాగాలను చేసిందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఏవైనా విధానాలను అమల్లోకి తేవాలంటే, చట్టాలు చేయాల్సి ఉండేది. కానీ మోడీ ప్రధాని అయ్యాక, ఎలాంటి చట్టాలు లేకుండానే 'గైడెన్స్' పేరుతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్ని ప్రయివేటీకరించి, నట్టేటముంచే చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కర్బన ఉద్గారాల తగ్గింపు పేరుతో 2070 నాటికి దేశంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలను పూర్తిగా ఎత్తేయాలని కేంద్రం భావిస్తున్నదన్నారు. ఆ స్థానంలో సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధన వనరులను దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. దీనివల్ల విద్యుత్ సంస్థలకు ఏం నష్టం అని తేలిగ్గా తీసుకోవద్దన్నారు. సింగరేణి అనే ప్రభుత్వ సంస్థను అడ్డుపెట్టుకొని, ప్రైవేటు వ్యాపార సామ్రాజ్యాల్ని విస్తరింపచేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధివిధానాలు రూపొందిస్తున్నాయని, అవే అమలవుతున్నాయని అన్నారు. పునరుత్పాదక ఇంధనానికి వ్యతిరేకం కాదని, దాన్ని ప్రభుత్వరంగంలో జెన్కోల ద్వారానే చేపట్టాలని డిమాండ్ చేయాలన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నా, దానికి తగినట్టు ఉద్యోగుల సంఖ్య ఎందుకు పెరగట్లేదని ప్రశ్నించారు. ఆర్టిజన్లు, పీస్ రేట్ వర్కర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, అన్మోన్డ్ వంటి రకరకాల పేర్లతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని తెలిపారు.

అంతర పంట సాగు గురించి జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ-తొగుట

ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంట సాగులో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున రైతులకు సూచించారు. శనివారం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రైతు బుర్ర తిరుపతి గౌడ్ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంట సాగు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట క్లస్టర్ పరిధిలో సుమారు 200 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేసేటప్పుడు ఆయిల్ పామ్ ఆకుల విస్తరించి ఉన్న ప్రదేశాన్ని వదిలేసి మిగతా ప్రదేశాల్లో అంతర పంట వేసుకోవాల చెప్పారు. అంతర పంట సాగు చేసేటప్పుడు ఆయిల్ పామ్ ఆకులను నరికేయడం, తాళ్లతో కట్టడం చేయకూడదన్నారు. ఆకులను ఏపుగా పెరిగే విధంగా చూడాలని, చెట్టుపై ఎప్పుడు 30 నుండి 35 ఆకులు ఉండేటట్టు చూసుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే మంచి దిగుబడి పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ డిమాండ్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఉన్న జీఎంఆర్ పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్కాలర్‌షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో మెస్ బిల్లులు కట్టలేక హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం హాస్టల్ ఇన్చార్జిలపై ఒత్తిడి తేవడంతో గత్యంతరం లేక హాస్టల్ ఇన్చార్జులు విద్యార్థులపై ఒత్తిడి తేవడం కొంతమంది విద్యార్థులు కళాశాలకు రావడం లేదన్నారు. నిత్యవసర సరుకులకు నెలలు తరబడి బిల్లులు కట్టలేక హాస్టల్ ఇన్చార్జిలకు హాస్టల్ కొనసాగించడం కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని స్కాలర్‌షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేసి ఈ హాస్టల్ని మళ్లీ రెసిడెన్షియల్ చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ప్రవీణ్, రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
5
ఆదివారం | 05 జనవరి 2025 | www.navatelangana.com

ఘనంగా ప్రారంభమైన టీజీయూఈఈయూ రాష్ట్ర మహాసభలు





నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు కామ్రేడ్ శ్రీహరి నగర్- హబీబుల్లా ప్రాంగణంలో శనివారం ప్రారంభమయ్యాయి. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుమారా చారి జెండా ఆవిష్కరణతో మహాసభలో ప్రారంభమయ్యాయి. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ కార్యక్రమాల ఫోటో ప్రదర్శనను ఈఈఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్ ప్రారంభించారు. అక్కడ ప్రదర్శించిన ఫోటోలను నాయకులు చూసుకుంటూ తమ గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అమరులకు నివాళులు అర్పించారు. కామ్రేడ్ కిరణ్, శ్రీహరి, హబీబుల్లా చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, యూనియన్ నాయకులు, సభ్యులు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఉక్రెయిన్, రష్యా ఇతర దేశాలలో జరిగిన యుద్ధంలో మరణించిన వారికి మౌనం పాటించి, సంతాపం తెలిపారు.

గ్రంథాలయాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి


-గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి



నవతెలంగాణ-సిద్దిపేట

గ్రంథాలయాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని, యువత ఉద్యోగాలు పొందేందుకు అనుగుణంగా పుస్తకాలు లభించాలని కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కేడం లింగమూర్తి సూచించారు. శనివారం గ్రంథాలయ సర్వసభ్య సమావేశం సిద్దిపేట గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు గ్రంథాలయాల అవసరాలకు అనుగుణంగా వనరుల గురించి సమీక్షించారు. హుస్నాబాద్, దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ గ్రంథాలయాల అభివృద్ధి కొరకు పలు తీర్మానాలు ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరలోనే గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, కమ్యూనిటీ మొబైలిసింగ్ ఆఫీసర్ రంగన్నాథన్, డ్యూప్యూటీ అడల్టేడ్యుకేషన్ సురేష్, కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పొలంలో నాట్లు వేసిన విద్యార్థులు



నవతెలంగాణ-దుబ్బాక

పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు పొలంబాట పట్టారు. దుబ్బాకలోని ది మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు శనివారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాలలోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వరి పొలంలో నాట్లు వేసి అబ్బురపరిచారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవిద్య, సైంటిస్ట్ ఉమారాణి సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బిట్ల యాదగిరి, వైపీ.రావు, ప్రిన్సిపల్ హరిబాబు, బయాలజీ టీచర్లు హరిబాబు, శ్రీవిద్య, దువ్వల శ్రీకాంత్ పాల్గొన్నారు.

పంచతంత్ర పాఠశాలలో కంటి పరీక్షలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో శనివారం రిషి క్లినిక్ సహకారంతో విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దొంతుగౌని బాలకిషన్, ప్రిన్సిపాల్ దొంతు గౌని శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ శక్తి శిక్షణ పత్రం అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్ నిర్వహణ శ్రీకారం చుట్టింది. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ శిక్షణ పూర్తి చేసిన కల్లేపల్లి గ్రామానికి చెందిన బిగుళ్ల వెంకటలక్ష్మికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శిక్షణ ధృవీకరణ పత్రంఅందజేశారు. మండల నాయకులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, రాజేష్ గౌడ్, ఏర్పుల మహేష్, బిక్షపతి, గర్నెపల్లి చంద్రం, సాగర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -రాయపోల్



ఆజాద్ డిఫెన్స్ అకాడమీ 2025 నూతన క్యాలెండర్ శనివారం ఎంపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలో సిద్దిపేట ప్రాంతం నుంచి ఎక్కువ మంది జాయిన్ అయ్యేటట్లు కృషి చేసి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మెన్ నీల చంద్రం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం, అనాజీపూర్ బీజేపీ సీనియర్ నాయకులు రాయపోల్ హరికృష్ణ గౌడ్, కర్రోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి




నవతెలంగాణ-చేర్యాల

ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపా లని చేర్యాల మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్ అన్నారు. శనివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు. హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జితందర్ రెడ్డి, కానిస్టేబుల్ జయలక్ష్మి హోంగార్డు నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్ పాల్గొన్నారు.

ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటా..

-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక్ గౌడ్



నవతెలంగాణ-దుబ్బాక

నియోజకవర్గ సమస్యల పరిష్కారం కొరకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటానని కార్తీక ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కత్తి కార్తీక్ గౌడ్ హామీ ఇచ్చారు. కార్తీక గౌడ్ 44 వ జన్మదిన వేడుకలు శనివారం దుబ్బాకలో ఘనంగా చేసుకున్నారు. బీఆర్ఎస్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకుల మధ్య కార్తీక గౌడ్ భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్తీక గౌడ్ అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్యానం తప్పనిసరి


నవతెలంగాణ-గజ్వేల్

మెడిటేషన్ (ధ్యానం) తప్పకుండా చేయాలని హార్ట్ ఫుల్ నైస్ ప్రోగ్రాం స్పీకర్ వడ్డేపల్లి నాగేష్ అన్నారు. శనివారం ప్రభుత్వ బాలికల జూనియ ర్ కళాశాలలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉండటం కోసం ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆదేశాలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక స్థైలంతో పాటు మెడిటేషన్ ధ్యానం తప్పకుండా అలవాటు చేసుకోవాలని సూచించారు. బాలికలు సమయం పాలన పాటించితే ఏకాగ్రత కుదురుతుందని ఆయన చెప్పారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధనకు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయ్.స్టూడెంట్స్ కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



నెల రోజులపాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

- సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

గతంలో వారం రోజులపాటు భద్రతా వారోత్సవాలు నిర్వహించేది. ప్రస్తుతం ప్రమాదాలు లేకుండా ఆర్టీసీ ఉండాలనే ఉద్దేశంతో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పేరిట జనవరి 1 నుంచి 31 వరకు నెలరోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంవీఐ శంకర్ నారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ ఎం.గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్ చేతిలో చాలా ప్రాణాలు ఉంటాయని, ఆర్టీసీ డ్రైవర్‌ను నమ్ముకొని ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రమాదాలు జరగకుండా, ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని అన్నారు.ఎక్కువ ప్రమాదాలు తొందరపాటు చర్యల వల్ల, ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, వాటిని నివారించి జీ రో ప్రమాదాల వైపు ఆర్టీసీని నిలబెట్టాలని కోరినారు. ఎంవిఐ శంకర్ నారాయణ మాట్లాడుతూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను క్షేమంగా చేర్చాలని, అదేవిధంగా మీ ఆరోగ్యం కూడా అంతే జాగ్రత్తగా చూసుకొని, మీరు బైకు నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు సురక్షితంగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంవి ఐ నేహా, శ్రీకాంత్, డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎస్. మహేశ్వరి, మెకానికల్ ఇంజనీరు రంజిత్ కుమార్, దుబ్బాక డిపో ఇంచార్జ్ కనకలక్ష్మి, సూపర్వైజర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వాలి

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు బిన్నాభిప్రాయాలు పక్కనబెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సత్యార్జునా గార్డెన్ యందు మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఏడాది కాలంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయా విభాగాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

కౌలు రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

కేబినెట్ సమావేశంలో కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు అమలుచేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని గజ్వేల్‌లో శనివారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుదారులకు రైతు భరోసా ఇస్తామని చెబుతూనే అసలైన సాగుదారులను గుర్తించకపోవడం కౌలు రైతులను దగచేయడమవుతుందన్నారు. 40 శాతం కౌలు రైతులే భూమిని సాగుచేస్తు న్నారని, వీరికోసం 2011 కౌలు రైతులకు కార్డులు ఇచ్చేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారికి న్యాయం చేస్తామని చెప్పిన హామిని నిలబెట్టుకోవాలన్నారు. రైతు ఆత్మహత్య కుటుంబాలలో 75 శాతం మంది కౌలు రైతులే కాబట్టి వారికి న్యాయం చేకూర్చేవిధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.

కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్ల పర్యవేక్షణ


- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి




నవతెలంగాణ-మిరుదొడ్డి /దుబ్బాక

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని కూడవెల్లి రామలింగే శ్వర స్వామి జాతర ఈనెల 29న నుంచి ప్రారంభమవుతు న్నందున జాతర ఏర్పాట్లను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి, ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, చాట్లపల్లి బాల గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బ్యాగరి నవీన్, మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, అబ్బుల ఉమారాణి బాల గౌడ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం, బియ్యం అందజేత









నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన గుండె కన్నయ్య, 34 అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మొగుళ్ల రాజిరెడ్డి, రూ.10వేలు బెక్కల్ మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్‌తో పంపించి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన తెలిపారు. అదేవిధంగా కన్నయ్యతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు దహన సంస్కారాల కోసం తమ వంతు ఆర్థిక సాయం చేసి స్నేహాన్ని చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


నంగునూరు : నంగునూరు గ్రామానికి చెందిన కొంక నర్సవ్వ ఇటీవలే మృతి చెందింది. పేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న కాంగ్రెస్ నంగునూరు మండల ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్ ప్రసాద్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి హరిబాబు, శంకరయ్య, దేవేందర్,దేవులపల్లి చింటూ, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిశ్యాం, పాల్గొన్నారు.

చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంలోని రెండో వార్డ్‌లో భూమిగారి నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఆ వార్డు కౌన్సిలర్ చెవిటి లింగం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిని మల్లేశం, బస్వగల్ల నవీన్, భూమిగారి మధుకర్, పోతుగంటి కర్ణాకర్, కర్రోళ్ల చిన్న, ఎస్. ప్రేమ్ కుమార్, భూమిగారి కుమార్, భూమిగారి బిక్షపతి పాల్గొన్నారు

మండలంలోని పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు







నవతెలంగాణ-అక్కన్నపేట: మండలంలోని గౌరవెల్లి గ్రామంలో ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల్లో ప్రతిభ కనబరిచిన ఇద్దరికి హుస్నాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంద పరశురాం సహకారంతో చీరలు అందించారు. ఇందులో మొదటి బహుమతి బైరగోని మంజుల, రెండవ బహుమతి గొల్లపల్లి శ్రీలతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, చంద్రారెడ్డి, మల్లేశం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తాజా మాజీ వార్డ్ మెంబెర్ పాంద్రాల దాము, అమ్మ ఆదర్శ చైర్మెన్ రేణుక, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, సీఏ జ్యోతి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

గోవర్ధనగిరి గ్రామ పంచాయతీలో..మండలంలోని గోవర్ధనగిరి, గ్రామ పంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంగ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో 12 మంది మహిళలు పాల్గొనగా అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, గొర్ల స్వప్న శ్రీనివాస్, నాయకులు దామెర రమేష్, శాతవేణి యాదగిరి, కార్యదర్శి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ గ్రామంలో ..మండలంలోని జనగామ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శి జమున రాణి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచిన మహిళా మణులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ ఎగ్గిడి ఐలయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లపు పరుశరాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లు నింపి రైతన్నలను కాపాడాలి

- ఇరిగేషన్ పనుల కోసం రూ.178 కోట్లు కేటాయించండి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

రిజర్వాయర్లను నింపి రైతులను కాపాడాలని, ఇరిగేషన్ పనుల కోసం రూ.178 కోట్లు కేటాయించాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో శనివారం చేర్యాల పట్టణ, చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్‌లో ఖర్చులు పెట్టుకోలేని వారు సీఎంఆర్ ఎఫ్ కోసం వస్తారని తెలిపారు. గత ప్రభుత్వం చేర్యాలలో హాస్పిటల్ మంజూరు చేసిందన్నారు. ఇటీవల హాస్పిటల్ కి వెళ్లి పరిశీలించామని కొన్ని పరికరాలు పనిచేయక పోవడం, కొంత మంది డాక్టర్‌లు సరిగ్గా లేక సమస్యలు ఉన్నాయని అన్నారు. కొత్త ఆసుపత్రి నిర్మాణం 90శాతం పూర్తి అయిందన్నారు. త్వరగా పూర్తి చేయాలనీ అధికారులు, మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు. ఏడాది కాలంలో దాదాపు 1000పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేదప్రజలకు అందించామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పార్టీలకు అతీతంగా పైసా ఖర్చు లేకుండా వ్యక్తిగతంగా వైద్యం విషయంలో తమ నీలిమ హాస్పిటల్ ద్వారా వందలాది మందికి సేవలంది స్తున్నామని, ఇలాగే ఈ సేవ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, మాజీ ఎంపీపీ కరుణాకర్,నాయకులు అనంతుల మల్లేశం, పెడుతల ఎల్లారెడ్డి, ము స్త్యాల బాలనర్సయ్య, జింకల పర్వతాలు యాదవ్, శివగారి అంజయ్య, కోతి దాసు, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంజేపీ గురుకులలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగరాజు పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో నీటి ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ ద్వారా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు తెలిపారు. శనివారం కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ఏఈతో కలిసి హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రిన్సిపల్ పాఠశాలలో నీటి సమస్య ఉందని శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఆయన వెంటనే స్పందించి మిషన్ భగీరథ ద్వారా నీరు అందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా మిషన్ భగీరథ ద్వారా నీరు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ అధ్యక్షులుగా మురంశెట్టి కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్ 2025 సంవత్సరానికి అధ్యక్షుడుగా మురంశెట్టి కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిగుళ్ళపల్లి సత్యనారాయణ, కోశాధికారిగా బెజగాం రమేష్, పీఆర్ఓ, గ్రీటింగ్స్ చైర్మెన్‌గా మర్యాల వీరేశంలు క్లబ్ పూర్వ అధ్యక్షుడు చకిలం రవి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఈ సంవత్సరము కొత్త కార్యవర్గము మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ, ఇంతకుముందు సిద్దిపేట వాసవి క్లబ్ జిల్లా స్థాయిలోనే కాకుండా ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి పేరు ఉందని, మీరు కూడా ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్లు గంప కృష్ణమూర్తి, నీతి వేణు కుమార్, జిల్లా వైస్ గవర్నర్ మాంకాల నవీన్ కుమార్, రీజియన్ చైర్మెన్ పూల్లూరి శశాంక్, రవి, హరికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పరిశీలన విజ్ఞానాన్ని పెంపొందించాలి



నవతెలంగాణ-కొండపాక

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు పరిశీలన పరిశోధన విజ్ఞానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కుకునూరుపల్లి మండల విద్యాశాఖ అధికారి బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని మేదిని పూర్, రాముని పల్లి, ముద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీస సామర్థ్యాల పెంపొందించడంతోపాటు అన్ని అంశాల్లో విజ్ఞానం పెంపొదేలా చూడాలన్నారు. సంస్కారవంతమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు . ఎఫ్ఏ, ఎఫ్ఎల్ఎన్ పరీక్ష ఫలితాలను పరిశీలించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులున్నారు.


వైకుంఠ ద్వార దర్శనానికి ఆహ్వానం



నవతెలంగాణ-సిద్దిపేట

ఈనెల 10న పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగు ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి రావాలని ఆలయ కమిటీ తనకు ఆహ్వానం పంపిన ట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి విశ్వనాథ్ శర్మ దర్శనానికి రావాలని ఆహ్వాన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ ధర్మ కర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

అందే భాస్కర్‌కు అరుదైన గౌరవం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని అందే గ్రామానికి చెందిన అందే భాస్కర్‌కు అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణ మట్టి కళా రూపమైన మన ఆదినాదం డప్పు దరువులు ఢిల్లీ రాష్ట్రపతి భవన్ కర్తవ్యపత్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వినిపించబోతున్నారు. వీరికి అవకాశం కల్పించిన భారత సంగీత నాటక అకాడమీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, డాక్టర్ మామిడి హరికృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. అంతే భాస్కర్ రెండుసార్లు అవకాశం దేశంలో మనమందరం గర్వించాలి. ప్రాణం పోస్తున్న అందే భాస్కర్ ను అందే గ్రామం, సిద్దిపేట జిల్లా ప్రజలందరూ అభినందిస్తున్నారు.

మృతుల కుటుంబాలకు పలువురి పరామర్శ





నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి చెందిన రామంచ దుర్గయ్య, కత్తి నర్సయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గాగిల్లపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య కుటుంబానికి.. మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామానికి చెందిన తడకపల్లి మల్లయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. శనివారం మండల బీజేపీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ కిషాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు, మండల ప్రధాన కార్యదర్శి ముస్కే మహేందర్, మండల ఉపాధ్యక్షుడు గైని రాజు, బీజేవైఎం మండలాధ్యక్షుడు తూముల రమేష్ యాదవ్, మండల అధికార ప్రతినిధి అన్నాడి అజిత్ రెడ్డి, పాల్గొన్నారు.

మిరుదొడ్డి: అక్బర్ పేట-భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో ఎద్దు నరసింహులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. మృతుని కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ గురుక పరశురాములు శనివారం పరామర్శించి, మనో ధైర్యం కల్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింలు కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ చెయ్యాలని 26వ రోజు సమ్మె భాగంగా కార్యక్రమం శనివారం జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ ముందు మానవ హారం నిర్వహించినారు. సమ్మె మొదలుపెట్టి 26 రోజులు గడుస్తున్నా కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ రెగ్యులరైజేషన్ అనేది నెరవేరలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ కూడా విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయవలసిందిగా రాష్ట్ర వ్యాప్తంగా ట్విట్టర్ ద్వారా ప్రభుత్వానికి హామీ నెరవేర్చమని ప్రకటన చేసినారు. 26వ రోజు సమ్మెకి కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ జగ్గు మల్లారెడ్డి , సిద్దిపేట టీఆర్ ఎంఎస్ బృందం , ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఔట్ సోర్సింగ్ అండ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు తెలిపినారు